# [21-B102]

## AT THE END OF FIRST SEMESTER (CBCS PATTERN) DEGREE EXAMINATIONS

## GENERAL TELUGU-PRACHEENA TELUGU KAVITHVAM

## (COMMON FOR ALL DEGREE COURSES)

## UG PROGRAM (4 YEARS HONORS)

*(w.e.f. Admitted Batch 2020-21)*

**Time : 3 Hours** **Maximum : 75 Marks**

**విభాగము - అ**

అ) ఈ క్రింది వాటిలో ఒక **పద్యానికి** ప్రతిపదార్థ తాత్పర్యాలను వ్రాయండి. (1×8=8)

"బహుధనధాన్యసంగ్రహముబాణశరాసనయోధవీరసం
గ్రహమునిరంతరాంతరుదకంబులుఘాసరసేంధనౌఘసం
గ్రహముననేకయంత్రములుగల్గియసాధ్యములైద్విషద్భయా
వహులగుచుండనొప్పునెభవత్పరిరక్ష్యములైనదుర్గముల్ ".

**(లేదా)**

"ఆరూఢప్రతిమానవిక్రమకళాహంకారతేజోనిధిన్
శ్రీరామున్సుగుణాభిరాముదెగడన్జేకొన్ననిన్నాజిలో
దారన్దాంగిలితంచునిష్ఠురగతిన్దండించిఖండింపము
న్నీ రెట్టైననుదాటివచ్చునలుకన్నేడెల్లిశాంతింపుమా ".

ఆ) ఈ క్రింది వాటిలో ఒక **పద్యాన్ని** పాదభంగం లేకుండా పూరించండి. **(1×3=3)**

"స్థూలసమున్నతాంగులు ... ... ... గణనాథుపాలికిన్"

**(లేదా)**

"ధరణిపుచక్క ... ... ... నీతికొల్వునన్".

ఇ) ఈ క్రింది వాటిలో **నాలుగు** వాక్యాలకు సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. **(4×3=12)**

1. వార్తయందుజగమువర్తిల్లుచున్నది.
2. ఆక్షణమువచ్చెద్రిలో కభయంకరాకృతిన్.
3. పురుషార్థమునకుహానిపుట్టకయున్నే.
4. బలుసాకుతినియైనబ్రతుకగగలము.
5. రాముడేరీతిలంకకురాగలండు.
6. చెప్పనేటికినీవెచూచెదవుగాక.

ఈ) ఈ క్రింది వాటిలో **నాలుగు** ప్రశ్నలకు సంగ్రహంగా సమాధానాలు వ్రాయండి. **(4×3=12)**

1. ఉద్యోగుల పట్ల రాజు వ్యవహరించవలసిన తీరును తెలపండి.
2. దక్షుని కోసం వెదుకుతూ ప్రమథనాథులు చేసిన పనులు ఏవి?
3. ధౌమ్యుడు పాండవులకు ధర్మోపదేశం ఎందుకుచేశాడు?
4. పారిపోతున్న తనసైన్యానికి నరసింహరాజుచెప్పిన ధైర్య వచనాలను తెలపండి.
5. త్రిజటతన స్వప్నాన్ని గురించి తోటి కావలి కత్తెలతో ఏమని చెప్పింది.
6. ఆది కవి నన్నయ గురించి రాయండి.

ఉ) ఈ క్రింది వాటిలో **మూడు** ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు వ్రాయండి.

(3×8=24)

1. నారదుడు ధర్మరాజుకు చెప్పిన రాజనీతిని సంగ్రహంగా తెలపండి.
2. 'దక్షయజ్ఞం' ఆధారంగా నన్నెచోదుని కవితా వైభవాన్ని వివరించండి.
3. ధౌమ్యుడు పాండవులకు చేసిన ధర్మోపదేశాన్ని వివరించండి.
4. పలనాటియుద్ధంలో బాలచంద్రుని యుద్ధ కౌశలాన్ని వర్ణించండి.
5. సీత రావణుని నిందిస్తూ, రాముని కీర్తిస్తూ చెప్పిన విషయాలేవి?
6. 'సీతారావణసంవాదం' ఆధారంగా మొల్ల కవితారీతులను విశదీకరించండి.

## విభాగము - ఆ

క) ఈ క్రింది వాటిలో **నాలుగు** పదాలను విడదీసి సంధి పేరు వ్రాయండి.

(4×1=4)

1. నాయెడ
2. ఇమ్మాడ్కి
3. కౌరవాన్వయము
4. మహేశ్వరుడు
5. పడగొట్టి
6. శతైకవృద్ధి

ఖ) ఈ క్రింది వాటిలో **నాలుగు** సమాసాలకు విగ్రహవాక్యాలు, సమాసనామాలు వ్రాయండి.

(4×1=4)

1. ఆయుర్వేదము
2. ధనదాన్యములు

[Turn over

3. కోపానలము

4. పుణ్యకర్మములు

5. దశశిరములు

6. ముక్కంటి

గ) ఈ క్రింది వాటిలో **ఒక** అలంకారానికి లక్షణ లక్ష్య సమన్వయాలు వ్రాయండి. (1×4=4)

1. ఉపమాలంకారము

2. వృత్త్యనుప్రాసాలంకారము

ఘ) ఈ క్రింది వాటిలో **ఒక** ఛందస్సుకు లక్ష్య లక్షణ సమన్వయాలను వ్రాయండి. (1×4=4)

1. శార్దూలం

2. ఉత్పలమాల